# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 26 పేజీలు - 6 శుక్రవారం 20 డిసెంబర్ 2024


## ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్ నేతలు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 19:** నిన్న ఆటో డ్రైవర్లకు మద్దతుగా ఖాకీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతలు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి హాజరయ్యారు. రైతు సమస్యలపై మండలి, శాసన సభలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు రైతులందరికి రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరింది. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు ఆకుపచ్చ కండువాలతో సమావేశాలకు హాజరయ్యారు. కాగా, బీఆర్ఎస్ నేతలు రోజుకో సమస్యతో శాసనసభకు వస్తున్నారు.

## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 19:** ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్



లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో వివరాలు 2లో



## ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు

- ఏ-1గా కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 19:** ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ1గా, ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్‌ను ఏ2గా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఓ ప్రయివేటు కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు ఏసీబీ అధికారులు. కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇటీవల అనుమతించిన సంగతి తెలిసిందే. గవర్నర్ అనుమతితో చర్యలకు కాంగ్రెస్ సర్కార్ ఉపక్రమించింది.

## మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

2లో

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే : కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 19:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్ఎంసీ, పంచాయ తీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్ఎస్ తరఫున సవరణలు ప్రతిపాది స్తున్నామని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అవసరమైతే సభలో డివిజన్‌కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. నవంబర్‌లోగా కులగణన పూర్తి చేస్తామని అధికారపార్టీ చెప్పిందన్నారు. కులగణనపై తేల్చకుండా చట్ట



సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రస్తావించకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు.




## రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 19:** పార్లమెంట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు. పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. రాహుల్ గాంధీ వివరాలు 2లో

## బిఆర్ఎస్ అప్పలకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం



- తాము చేసిన అప్పల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు
- ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి
- అప్పలపై సభను తప్పదోవ పట్టిస్తున్నారన్న హరీష్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 19:** తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా వివరాలు 2లో

## క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 19:** కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు. అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వివరాలు 2లో

## బేడ(బుడగ) జంగాల సమస్యలను పరిష్కరించాలి







## అనారోగ్యంతో బలగం మొగిలయ్య మృతి

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా జాతికి క్షమాపణ చెప్పాలి

**•రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),డిసెంబర్19:** పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా భారత జాతికి, పార్లమెంటుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.టిపిసిసి పిలుపు మేరకు ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశంలో చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ....బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అహంకారపూరితంగా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగం పట్ల బిజెపి నాయకులకు ఉన్నటువంటి విద్వేషానికి అద్దం పట్టే విధంగా ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. పార్లమెంటులో భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానంగా జాతి భావిస్తుందని అన్నారు.ఈ దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు అట్టడుగు వర్గాలైన దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలపై దాడి చేసినట్లే అని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర్నుండి బిజెపి నాయకులు ఒక పథకం ప్రకారం రాజ్యాంగాన్ని ఏదో ఒక రూపంలో అవమానపరుస్తూనే ఉన్నారని, దీనిని చూస్తూ ఊరుకోం, తప్పని సరిగా బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి,రాజ్యాంగ నిర్మాతను ప్రతి అవహేళన చేస్తూ,తమ స్వంత రాజ్యాంగాన్ని అమలు చేయాలనే దుర్బుద్ధితోనే బీజేపీ ఇదంతా చేస్తుందని,అధికారం ఉంది కాబట్టి తమ ఎజెండా అమలులో భాగంగానే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోంది అని చకిలం విమర్శించారు.ప్రపంచదేశాలు అత్యున్నతంగా భావించే మన రాజ్యాంగం మీద బీజేపీ కి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యింది. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని,తన మంత్రి పదవి నిర్వహించే అర్హత కోల్పోయాడని, తక్షణమే రాజీనామా చేయాలి అని చకిలం రాజేశ్వర రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలగాని బాలు గౌడ్, డిసిసి కార్యదర్శు లు రుద్రంగి రవి, నాగుల వాసు, మున్సిపల్ కౌన్సిలర్ గండూరి రమేష్, సిరివేళ్ల శభరినాథ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ ఆలేటి మాణిక్యం, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, పట్టణ ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు నాని, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకన్న, నీడ్స్ సాజిద్, జమాండ్ల సత్యనారాయణ రెడ్డి, చెంచల నిఖిల్, రణబోతు సైదిరెడ్డి, నాగెల్లి అరుణ్ కుమార్, పిడమర్తి ఉపేందర్, ఇస్రార్ అహ్మద్, కాసాని పాపయ్య, మహ్మద్ గౌస్, స్టాలిన్, కొండూరు మహేష్, కత్తి వెంకన్న, వినయ్, అంతటి పాపయ్య, శాదం దామోదర్ రెడ్డి, ఎలగందుల సాయినేత తదితరులు పాల్గొన్నారు.



## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్ల తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

## బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్ల భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ. 7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ. 7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బ్జడెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ. 2.93 లక్షల కోట్ల బ్జడెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ. 35 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

## రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది. **రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలు**పార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు.

## క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు.



## మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 19:** తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. **పది పరీక్షల టైం టేబుల్ ఇదే..**మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్), మార్చి 26(బుధవారం) గణితం, మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్), మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్), ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్, ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1, ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2

## అనారోగ్యంతో బలగం మొగిలయ్య మృతి



**తొలి అక్షరం/వరంగల్:డిసెంబర్ 19:** బలగం సినిమాలో క్లైమాక్స్ లో ఆయన పాడిన పాట కోట్లాది మందిని ఏడిపించిన బలగం మొగిలయ్య ఇకలేరు.కొన్ని రోజులుగా కిడ్నీలు ఫేయిల్యూరై.. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించ డంతో గురువారం తెల్లవా రు,జామున మరణించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు.మొగిలయ్య వైద్య ఖర్చుల నిమిత్తం బలగం డైరెక్టర్ వేణు, చిత్ర యూనిట్ తో పాటు ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం అందించింది.తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో విడుద లైన బలగం సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలోని క్లైమాక్స్ పాటను లో భావోద్వేగ భరి తమైన పాటను ఆలపించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. ఈ పాటతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. కొన్నాళ్లుగా మొగిలయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో పాటు హార్ట్ ప్రాబ్లంతో బాధప డుతున్నారు.ఆయనకు తెలంగాణ ప్రభుత్వం చికిత్స అందిం చింది. హైదరాబాద్ తరలించి మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించారు. ఆ తర్వాత బలగం డైరెక్టర్ వేణుతోపాటు,మెగాస్టార్ చిరంజీవి సైతం ఆయనకు ఆర్థిక సాయం చేశారు.

## అసెంబ్లీ ఆవరణలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ), డిసెంబర్19:** పార్లమెంట్లో అమిత్ షా అంబేద్కర్ ని ఉద్దేశించి మాట్లాడిన మాటలకు నిరసనగా అసెంబ్లీ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర మంత్రులు,సహచర శాసన సభ్యులతో కలిసి ధర్నా కార్యక్రమం లో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు.

## బేడ[బుడగ] జంగాల సమస్యలను పరిష్కరించాలి

**• 51 కులాలకి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి చైర్మన్ పదవి కేటాయించాలి • ఎకరం స్థలం కేటాయిస్తూ ఆత్మగౌరవ భవనం నిర్మించాలి •వరంగల్ జిల్లా శాఖ బేడ(బుడగ)జంగాల ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్19:** హనుమకొండకు వచ్చిన ఎస్సీ,ఎస్టీ వన్ మెన్ కమిషన్ షమీం అత్తర్ కి బేడ(బుడగ)జంగాల ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా శాఖ తరఫున వారికి నివేదిక అందించడం జరిగింది.ఉద్యోగస్తుల నివేదిక ప్రకారం మన రాష్ట్రంలో ఉన్న ఎస్సీ కులాలను ఈ క్రింది విధంగా విభజించడం జరిగింది. మాదిగ కులం వారికి 5 శాతం,మాల కులం వారికి 5శాతం, 57 కులాల వారికి 5శాతం ఈ విధంగా వర్గీకరణ చేయాలని కమిషన్ కోరడం జరిగింది.తమ 57 కులాలలో ఎవరికి గాని ఉన్నత ఉద్యోగాలు గాని రాజకీయ పదవులు గాని ఆర్థికంగా గాని చాలా వెనుకబడి ఉన్నారు అని అన్నారు.51 కులాల వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి చైర్మన్ పదవి ఇవ్వాలని అందులో సభ్యులు అదే కులం వారు ఉండాలని కోరారు.రాష్ట్ర రాజధాని యందు బేడ బుడగ జంగం వారికి ఎకరం స్థలం కేటాయిస్తూ ఆత్మగౌరవ భవనం నిర్మించాలని కోరడం జరిగింది. అన్ని రంగాలలో వెనుక పడుతున్న ఉండడం వల్ల ముందుకు వెళ్లడం లేదు కనుక ఇవన్నీ చేసినట్లయితే వలస విధానం రూపుమాపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.కనుక కమిషన్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అట్టి కమిషన్ను కోరడం జరిగింది.బేడ బుడగ జంగాల ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం తిరుపతయ్య, ఆర్గనైజర్ కిన్నెర యాకయ్య,ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి వెంకటేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య సలహాదారు రామకృష్ణ,మిగతా సభ్యులు పాల్గొనడం జరిగింది.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ), డిసెంబర్19:** తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారపు మహేందర్ తల్లి బక్కమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఝాన్సీ రెడ్డి వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి,బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్,మండల అధ్యక్షులు సుంచు సంతోష్,సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు నాగి రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తునం శ్రవణ్, పెద్ది ప్రవీణ్‌లు ఉన్నారు.



# మన్నెంలో మహా ఘనుడు

**● నిరుపేదలకు బట్టల పంపిణీ ● అల్లూరి సీతారామరాజు జిల్లాలో నిరుపేదలకు సహాయం, ● పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థను అభినందించిన పెద్దాడ యోహాను**





**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 19:** మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రామ్ ద్వారా రెండు సంవత్సరాలుగా అటవీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో నిరుపేదలకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్దడ యోహాను గారి ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా కేసముద్రం చెందిన అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ లు విద్యార్థులకు అక్కడి నిరుపేద ప్రజలకు, బట్టలు, దుప్పట్లను, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ ,సంధిస్తూ సహాయ సహకారం చేస్తూ ఉండగా బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అడ్డతీగల మండలం కొట్లాడా లోతు వారి వీధి 10 గ్రామాలలో సంచరిస్తూ అక్కడి ప్రజలకు కావలసిన సహకారాలు అందిస్తూ శుభ్రత మంచినీటిని వేడి చేసుకుని తాగడం మత్తు పానీయాలకు దూరంగా ఉండటం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వాళ్ళ ని చైతన్య పరుస్తూ వారికి దుప్పట్లు టీషర్ట్స్ బట్టలను అందజేయడం జరిగినది,యోహాన్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న అభినందిస్తూ వీర్ని ఆ దేవుడు దీవించాలని అన్నారు ఆ సంస్థ ప్రతినిధులు బనిశెట్టి వెంకటేష్ విజయ మాట్లాడుతూ, ఆ దేవుని దయ ప్రజల దీవెనలు మాకు ఎల్లప్పుడు కావాలని ,మేము ప్రపంచమంతా దేవుని దయతో సేవా కార్యక్రమాలు చే పడతామని, ప్రజలను చైతన్య పరుస్తూ మత్తు పానీయాలకు దూరం చేస్తూ, శుభ్రతను ,సత్ప్రవర్తన ను, అలవాటు చేయడం చీకటిలో నుండి వెలుగులోకి నడిపించడమే మాధ్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో శైలేష్ అరవింద్ జయరాజ్ సామెల్ కిరణ్ బాలకృష్ణ రంపచోడవరం సాగర్ దివ్య జాన్ జయశ్రీ గ్రేసీ జ్యోతి దివ్య జాన్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హన్మాండ్లు ఝున్సీ రాజేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికీ శాల్వతో సన్మానం చేసిన తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు పెద్దవంగర మండల రిపోర్టర్ గుల్లపెల్లి సదానందం

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝున్సీ రాజేందర్ రెడ్డి

**● ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం ● కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటా...**



**పెద్ద వంగర, డిసెంబర్ 19 (తొలి అక్షరం):** మండలంలోని పలు గ్రామాలలో చిట్యాల లో కోట భిక్షం ఈదురు సుధాకర్ గార్లు ఇటీవల మృతిచెందగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసినారు. చిన్నవంగర గ్రామంలో యసరపు ఎల్లయ్య, యసరపు లక్ష్మి. ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసినారు మండల కేంద్రంలో ఎడవెల్లి సోమలక్ష్మి,ఉడుగుల సోమయ్య, పరామర్శించినారు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ హామ్యా నాయక్, మండల ప్రెసిడెంట్ ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రంగు మురళి, శ్యామ్, గోపాల్, వేణు, సుధాకర్, నరేందర్ రెడ్డి, శ్రీను, వివిధ గ్రామ అధ్యక్షులు, యూత్ నాయకులు, ఓరుగంటి షతీష్.తదితరులు,పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ఎస్ దంతాలపల్లి పాఠశాలలో నేషనల్ మాథ్స్ డే

**● పలు కార్యక్రమాలను నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణు మాధవ రెడ్డి**



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 19:** ప్రసిద్ధ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి డిసెంబరు 22 ను పురస్కరించుకుని 'నేషనల్ మాథ్స్ డే ' సందర్భంగా జెడ్పి హెచ్ ఎస్ దంతాలపల్లి పాఠశాల లో ఎస్సయ్ రైటింగ్ ,రంగోలి ,మాథ్స్ మేళా ,క్విజ్ ,మానవ హారం వంటి పలు కార్యక్రమాలను నిర్వాహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణు మాధవ రెడ్డి, శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూల మాల వేసి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్య జీవితంలో 'గణితం యొక్క ప్రాముఖ్యత అను నిత్యం ఇమిడి ఉందని అందుకే విద్యార్థులు అందరూ ఈ సబ్జెక్టు ను కష్టమైనది కాకుండా ఇష్ట పడి నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మాథ్స్ టీచర్లు రవిచందర్ ,శ్రవణ్ కుమార్ ,.శ్రీనివాస్ రెడ్డి ,.సుగుణ పాల్గొన్నారు.జడ్జెస్ గా శ్రీదేవి ,మంజుల ,సాదిక్ అలీ ,రవి వ్యవహరించారు.





# మాల మహానాడు నేతల అరెస్టు

**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 19:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు చేపట్టిన తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంకు వెళ్లకుండా బుధవారం రాత్రి మహబూబాద్ జిల్లా కేసముద్రం కు చెందిన మాల మహానాడు నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్, ఇనుగుర్తి గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేల్లి సుధీర్, ప్రధాన కార్యదర్శి పప్పుల అంజి, ఉపాధ్యక్షుడు వెంకటేష్, సీనియర్ నాయకులు నాగేల్లి శ్రీనివాస్ సీనియర్ నాయకులు దాసరి సాయిలు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి పప్పుల వెంకన్నలను అరెస్టు చేశారు

# కల్వాల గ్రామంలో ఇంటింటికి సిపిఎం



**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 19:** గురువారం రోజున కేసముద్రం మండల కేంద్రంలోని కల్వల గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి తాడబోయిన లింగమ్మ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ఇంటింటి సర్వే నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, కేసముద్రం మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మాట్లాడుతూ ఒక్కటి, రెండు, మూడు, నాలుగు వార్డులలో ఇంటింటి సర్వే నిర్వహించడం అయినది. ఆయా వార్డులలో సైడ్ కాలువలు లేక మూర్కి నీరంతా రోడ్లపైకి రావడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని, అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లు, సీసీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించాలని కోరడమైనది. అదేవిధంగా గత టిడిపి ప్రభుత్వంలో 2003లో ఇల్లు లేని 70 మంది నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వడమైనది. కానీ ఇల్లు నిర్మించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కూడా 2023లో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం శిలాఫలకాలు వేసి ఇండ్లు నిర్మించడం విస్మరించినారు. రాజకీయ నాయకులు ఓట్ల దండుకోవడం తప్ప ప్రజా సమస్యల పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. . ఇప్పటికైనా ఇందిరమ్మ రాజ్యంలో నైనా ఇల్లు లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలను గుర్తించి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు తాడబోయిన శ్రీశైలం, అల్వగొండ సావిత్ర, జల్లే జయరాజ్, సోమారపు ఎల్లయ్య, చంద వెంకన్న, సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు సుంకరి వెంకన్న, పోతర బోయిన ఉప్పలయ్య పాల్గొన్నారు.

# కమ్మదనం గురుకుల పాఠశాలలో పదవ రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభం

**● ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ రంగస్వామి**



**తొలి అక్షరం/షాద్ నగర్ రూరల్, డిసెంబర్19:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాల లో పదవ రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి పాల్గొని క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు వస్తాయిని అన్నారు. క్రీడలతో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని మానసికంగా దృడంగా అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ సిఐ విజయ్ కుమార్, గురుకుల విద్యాలయం రాష్ట్ర అధికారి భీమయ్య, మల్టిజోన్ అధికారి రజని, జోనల్ ఆఫీసర్ వివేకానంద,రాష్ట్ర ఫైనాన్స్ అదనపు కార్యదర్శి కిరణ్మయి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బాబర్ అలీ ఖాన్, మొహమ్మద్ ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడిన గీత కార్మికున్ని పరామర్శించిన, సొంటి రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన తాళ్లపల్లి చెన్నకేశవులు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి పడిపోవడంతో ఆ గీత కార్మికున్ని వరంగల్ లోని సత్య హాస్పిటల్ లో పరామర్శించిన టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకునేటువంటి బాధ్యత మాదే, ప్రతి ఒక్క కార్యకర్తకి సంతోషము శుభకార్యాలే కాదు ఆపద సమయంలో కూడా ఆదుకునేటువంటి ప్రత్యక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలియజేశారు. ఈ పరామర్శలో పాల్గొన్న నెక్కొండ మార్కెట్ చైర్మన్. రావుల హరీష్ రెడ్డి . పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ . మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి . మాజీ వార్డ్ మెంబర్ పోలిశెట్టి భాను ప్రకాష్ తైదా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మృదురాలి కుటుంబాన్ని పరామర్శించిన నెక్కొండ మండల పిఎసిఎస్ చైర్మన్



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బాల్నె ఎల్లమ్మ , అనారోగ్యంతో మృతిచెందంగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న. నెక్కొండ పిఎసి ఎస్ చైర్మన్ మారం రాము , నెక్కొండ మండలం అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకటేశ్వర్లు , రాపాక విజేందర్‌లు పాల్గొన్నారు.

# ఏకీకృత పెన్షన్ మా కొద్దు

**● డిసెంబర్ 22న 'కాకతీ' కదన భేరి ● సీపీఎస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్**





**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 19:** హన్మకొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ చే ఆర్ , బి సర్కిల్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో డిసెంబర్ 22న వరంగల్ లో జరగనున్న కాకతీ కదనభేరి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1, 2025 అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయుల తో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి,కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని కొండ శ్రీనివాస్ తెలిపారు. అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జీవన్, బాలస్వామి,అఫ్జల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించండి..

**● రవాణా శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.. ● సానుకూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి.. ● త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...**





**తొలిఅక్షరం/బయ్యారం, డిసెంబర్ 19:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఏజెన్సీ గ్రామాలకు సంబంధించి బస్సు సౌకర్యం కొరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని స్థానిక ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో మహబూబాబాద్ నుండి బోడగుట్ట తండ మీదుగా ఉప్పలపాడు, వెంకట్రాంపురం, బయ్యారం, కొత్త పాత ఇర్సులాపురం, రామగుండం జగత్రావుపేట కంబాలపల్లి నారాయణపురం ఇల్లందు మరియు మహబూబాబాద్ కంబాలపల్లి గురిమెళ్ళ వినోబా నగరం, గౌరారం, బాలాజీ పేట, పెత్తలగడ్డ బయ్యారం మరియు మహబూబాబాద్ గంధంపల్లి కోట గడ్డ, కొత్తగూడెం, కొయ్యగూడెం, కంబాలపల్లి కస్తూరి నగరం, గంధంపల్లి ఈ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలు పడుతున్న అవస్థలను తెలుసుకున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినతి పత్రాన్ని అందుకొని సానుకూలంగా స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో ఏ ఒక్కరు కూడా ఇబ్బందులకు గురి కాకూడదని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నాం అలాంటిది ఏజెన్సీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందికి గోరి కాకుండా ఎలాంటి జాప్యం ఏం లేకుండా త్వరితిగతిన బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి గారు, సింగల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి గారు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,మాజీ వార్డ్ మెంబెర్ పోతుగంటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజగోపాల చార్యులు జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 19:** పెద్దముప్పారం గ్రామ వాస్తవ్యులు శ్రీ మాడభూషి రాజగోపాల చార్యులు (ఫైనాన్స్ , అకౌంట్స్ ఆఫీసర్ ఐసీమర్ నిన్ rtd గౌట్ అఫ్ ఇండియా ) 63వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం రోజు పెద్దముప్పారం గ్రామ అమ్మఒడి అనాథ ప్రేమ శరణాలయంలో తన చిన్ననాటి మిత్రులు శ్రీ ధర్మారపు గురువయ్య రిటైర్డ్ టీచర్ ఆధ్వర్యంలో జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం ఆశ్రమంలో కేక్ కట్ చేసి వృద్దులకు పండ్లు, దుప్పట్లు, మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఆశ్రమంలోని వృద్దులు మాట్లాడుతూ రాజగోపాల చార్యులు మరియు వారి కుటుంబ సభ్యులు జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు, ప్రతీ సంవత్సరం తన జన్మదిన వేడుకలు పెద్దముప్పారం అనాథ ప్రేమ శరణాలయంలో జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నాని రాజగోపాల చార్యులు తెలిపారు, ఆశ్రమంలో నా అనేవారు లేని వారికోసం నేనున్నానంటూ ప్రతీ సంవత్సరం తనవంతు సహాయం అందిస్తానని ఆయన తెలిపారు, కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్, మణిదీప్, ఉడుగుల లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం కాదు....యువ విద్రోహం

**● ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్.**
**● యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు ఎక్కడ ?**
**● తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఎక్కడ?**
**● విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 19:** యువ వికాసం పేరుతో విద్యార్థులకు మోసం చేసిన కాంగ్రెస్, ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ ఏఐఎస్ఎఫ్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో 5 లక్షల విద్య భరోసా కార్డు ప్రకటించినప్పటికీ, ఆ స్కీమ్ అమలులో లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాపిస్తామన్న హామీ నెరవేరలేదని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిత్వం ముఖ్యమంత్రి వద్దే ఉండి కూడా ఈ సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం యువతను నిర్లక్ష్యం చేస్తూ, నిరుద్యోగ సమస్యను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాపోలు శ్రీనివాస్



**తొలి అక్షరం/పెద్దవంగర, డిసెంబర్ 19:** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు 50 వేల సభ్యత్వంతో రహస్య బ్యాలెట్ పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగింది అట్టి ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా టి రాజకుమార్ గెలుపొందారు. అదే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా నూతన కార్యవర్గాన్ని హైదరాబాదులోని హరిహర కళాభవన్ లో ఎన్నుకొని ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకన్న సమక్షంలో మహబూబాబాద్ జిల్లా మండలంలోని చిన్న వంగర గ్రామానికి చెందిన రాపోలు శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకొని ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందున పద్మశాలి కుల బాంధవుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు . తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా రాపోలు శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల మండల పద్మశాలి కుల బాంధవులు ఆయనను అభినందించి, హర్షం వ్యక్తం తెలియచేసినారు.

# అమిత్‌షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలి



**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అమిత్ షా అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ ఈ నామము భారతదేశంలో ఇప్పుడు జపమై ఫ్యాషన్ అయిపోయిందని అన్నిసార్లు అంబేద్కర్ కు బదులు దేవుడు పేరును స్మరిస్తే ఏడు జన్మల పాటు స్వర్గం ప్రాప్తి పొందే వారమని భారతదేశ పార్లమెంటులో చెప్పిందానికి నిరసన తెలపడం జరిగింది. ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడం వల్లనే బిజెపి కానీ అమీషా పదవులు అధికారం అనుభవిస్తున్నారని అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడడం సిగ్గుచేటు అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు అందరికీ అంబేద్కర్ ఆదర్శమని నీకు ఇష్టం లేకపోతే ప్రభుత్వ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూడపాక శ్రీనివాస్ చిలువేరు ఉదయకర్ మూల రఘు శ్రీకాంత్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారైల ఆర్థిక సహకారం అభినందనీయం..

**● ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య....**







**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 19:** దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ కు ఎన్ఆర్ఐ లు ఎస్ జి ఎఫ్ యూత్ అమెరికా ఇరవై వెల రూపాయలు విలువగల మూడు గ్రీన్ బోర్డులు, ఒక సౌండ్ సిస్టం,మౌతు,వాలీబాల్ కల్లూరి ప్రణయ్ యొక్క గ్రూప్ సభ్యులు అందరూ కలిసి డొనేట్ చేసారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఇతర దేశాలలో స్థిరపడి, జన్మనిచ్చిన దేశానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్నట్లు పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో తన మిత్రులు (ఎస్ జి ఎఫ్ యూత్) అమెరికా సభ్యుల సహకారంతో 20వేల రూపాయల విలువగల వస్తువులను కుమ్మరి కుంట్ల పాఠశాలకు అందించినటువంటి వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన కల్లూరి ప్రణయ్ చేసిన ఆర్థిక సహకార అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎంతో ప్రోత్సాహం అందించినటువంటి హిందీ ఉపాధ్యాయులు రజనీకాంత్ కి ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వై హర్షవర్ధన్ రెడ్డి, పి రమేష్,యకమల్లయ్య, కె వెంకన్న, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యేలు

**● నిరసన కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్19:** రాజ్యాంగంపై చర్చ సందర్భంగా అమిత్ షా ...ఈ మధ్య అంబేద్కర్.. అంబేద్కర్..అంబేద్కర్ అనటం ఫ్యాషన్ అయింది. ప్రతిపక్షాలు తరచూ దేవుడి పేరు స్మరించి ఉంటే స్వర్గానికి చేరుకునేవారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. వెంటనే అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. అందులో భాగంగా నేడు అసెంబ్లీ లో అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ పై అమిత్ షాద్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే లు నిరసన వ్యక్తం చేశారు.

# సీఎం కప్ 2024 జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు



**తొలి అక్షరం/గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు గురువారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో డివైస్ఓ సిహెచ్ రఘు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అధ్యక్షతన బాలురకు 10 కిలోమీటర్లు, బాలికలకు ఐదు కిలోమీటర్లు సైక్లింగ్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి, సెక్రటరీ చాగంటి ఆనంద్, పేట టీఎస్ సెక్రటరీ గట్టి కొప్పుల సురేష్ ,చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ , మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ కావటి రజిత రవీందర్, మాజీ ఎంపిటిసి మధుకర్, ఎంపిటిసి మల్హాల్ రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్కాపురం సాంబరాజు, సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు మమత , శ్రీలత, సరిత, జ్యోతి, అన్ని పాఠశాలల పి ఈ టి లు ,సైక్లింగ్ క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యువజన కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రానికి చెందిన బత్తుల మల్లయ్య ఇటీవలే అనారోగ్య కారణాలతో మరణించగా గురువారం వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు 25 కేజీల బియ్యాన్ని ఇచ్చిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్ మైనార్టీ మండల నాయకులు ఎస్కే జానీ యువజన కాంగ్రెస్ ఘన్పూర్ టౌన్ సమీర్ ,ఆది ఆనంద్, విశాల్, శరత్, రోషిత్, జయంత్, శివాజీ, రాకేష్, శివ,చరణ్, ధనుష్, దేవేందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# వకీల్ సాబ్ వీరేందర్ రెడ్డి ద్వాదశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి



**తొలి అక్షరం/కేశంపేట్,డిసెంబర్19:** కేశంపేట్ మండలంలోని పాపిరెడ్డి గూడలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ వీరేందర్ రెడ్డి ద్వాదశ దిన కర్మ లో పాల్గొన్న షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కిష్టయ్య, ఇందిరా , ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ మంచనపల్లి ప్రియాంక శివశంకర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాండ కాశీనాథ్ రెడ్డి మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు యాదయ్య యాదవ్, ఇబ్రహీం, వెంకటరామిరెడ్డి, నరేందర్ రెడ్డి, ఖాదర్ ఘోరీ, శ్రీధర్ రెడ్డి, నవీన్, గిరి గౌడ్, మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి..!!

**• సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య**



**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్) డిసెంబర్ 19:** మహబూబాబాద్ పట్టణంలో నెహ్రూ సెంటర్ నుండి మంగలి కాలని వరకు డి వైడర్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణం సిపిఎం టు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ డి ఈ ఉపేందర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుర్ణపు సోమయ్య మాట్లాడుతూ నెహ్రూ సెంటర్ నుండి రజాల్ పేట వరకు రోడ్డు వెడల్పులో భాగంగా పేదలు మధ్యతరగతి ప్రజలు ఇండ్లను కోల్పోయారని,అయినా సెంట్రల్ లైటింగ్ వస్తుందని సంతోషపడి అభివృద్ధికి ఆటంకం కాకుండా ప్రజలు ఉన్నారని. అధికారులు ప్రజా ప్రతినిధులు మాత్రం మాట తప్పి ఇప్పుడు నెహ్రూ సెంటర్ నుండి బాబు నాయక్ తండ క్రాస్ వరకే డివైడర్ సెంటర్ లైటింగ్ చేస్తామని చెప్పడం శోషనీయమని విమర్శించారు. ఆ రోడ్డులో ఎక్కువ శాతం నిరుపేదలు రాకపోకలు సాగిస్తున్నారని,పత్తిపాక మంగలి కాలనీ సాంక్రియ తండా ప్రజలకు డివైడర్ సెంట్రల్ లైటింగ్ అందని ద్రాక్ష లాగా మారిందన్నారు. వెంటనే నెహ్రూ సెంటర్ నుండి మంగలి కాలనీ వరకు డివైడర్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. లేనియడల పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, టూ టౌన్ కమిటీ సభ్యులు నక్క సైదులు, ఎర్ర శ్రీనివాస్, ఎస్ కే తజ్జు,ఎండి రజాక్, లాలయ్య,పులుగుజు వెంకన్న, మందుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మా దేవుడు.. అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

**• మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 19:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తమకు దేవుడని.. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ తరపున యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మనోభావాలు దెబ్బతీశారన్నారు. భారత రాజ్యాంగానికే ఇది ఘోర అవమానమన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసే సంఘ్ పరివార్ కుట్రలో భాగంగానే అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. రాజ్యాంగం, జాతీయ జెండాపై బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితమైందన్నారు. వెంటనే కేంద్రమంత్రి పదవికి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# గుండెపుడి పాఠశాలకు 30 వేల రూపాయల విరాళం అందజేత

**• మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు దానం నాగేశ్వరరావు**

**• విద్యార్థుల అల్పాహారం కోసం**



**తొలి అక్షరం/మరిపెడ, డిసెంబర్ 19:** మహబూబాద్ జిల్లా మండలం గుండెపుడి గ్రామం లో ఉన్నటువంటి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ ఎస్ స్సి విద్యార్థులకు అల్పాహారం (పౌష్టికాహారం )అందించడం కొరకు మరిపెడ బంగ్లా వాస్తవ్యులు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ అయిన దారం నాగేశ్వరరావు ముందుకు వచ్చి 30 వేల రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి 10/10 జిపిఏ సాధించి పాఠశాలకు , గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో తప్పకుండా పాఠశాలకు నా వంతు సహకారం అందిస్తానని తెలియజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ వచ్చే ఎస్ ఎస్ స్సి ఫలితాలలో మా పాఠశాల విద్యార్థులను మండలం లో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేస్తామని అలాగే భూరి విరాళం అందజేసిన శ్రీ దారం నాగేశ్వర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు మిత్రులు పురుషోత్తం , సోమయ్య గారు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి బింగి సుజాత, పాఠశాల ఉపాధ్యాయ బృందం సరోజ ,కల్పన ,దత్త ప్రసాద్ ,శ్రీనివాస్, రాజు, లింగా నాయక్ ,కృష్ణారెడ్డి, ఉషావాణి ,మమత తదితరులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ ఇసుక మాఫియాకు అడ్డుకట్ట..



**తొలి అక్షరం/ నెల్లికుదురు,డిసెంబర్ 19:** నెల్లికుదురు మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అడ్డుకట్ట వేయడానికి బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ శివారు నందు తహశీల్దార్ నెల్లికుదురు ఆదేశాల మేరకు, మండల గిర్దావర్, మండల సర్వేయర్,ఇతర కార్యాలయ సిబ్బంది తో బ్రాహ్మణకొత్తపల్లి గ్రామ శివారు ఆకేరు వాగు యందు ఇసుక అక్రమ రవాణా చేయకుండా ట్రెంచ్ కొట్టించడం జరిగింది.ట్రెంచ్ లేబర్లు గాని, ట్రాక్టర్ రవాణాదారులు గాని పూడ్చినచో వారి పై క్రిమినల్ చర్యలు తీసుకొనబతుండని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఎస్బిఐ బ్యాంక్ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలి

**• బ్రాంచ్ మేనేజర్ కోరే రమేష్**



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 19:** స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా వారు అందించే అన్ని రకాల సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని నర్సంపేట ఎస్బిఐ ఏసిబి బ్రాంచ్ మేనేజర్ కోరే రమేష్ అన్నారు అన్నదాత మహోత్సవాలలో భాగంగా లింగాపురం గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్బిఐ బ్యాంక్ వారు ప్రజలకు అందించే సేవలైన క్రాప్ లోన్స్,మార్టిగేజ్ లోన్స్,కిసాన్ రిన్ సమృద్ధి,అగ్రి ఎంటర్ప్రైజ్ లోన్స్ తదితర లోన్స్ తీసుకోవచ్చని రైతులు వ్యవసాయ ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందించే సబ్సిడీలు గురించి అవగాహన పెంచుకోవాలని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలు కూడ రుణాలు పొందాలని ఖాతాదారులందరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరికి మీ వ్యక్తిగత ఖాతా వివరాలు,వన్ టైం పాస్వర్డ్ చెప్పకూడదని గ్రామ ప్రజలకు రైతులకు వివరించారు అన్నదాత మహోత్సవాలలో భాగంగా రైతులకు సన్మానం చేయడం జరిగింది లింగాపురం గ్రామ రైతులు బ్యాంక్ మేనేజర్ రమేష్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్ గారిని శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్,సంతోష్, కరుణాకర్,గ్రామ రైతులు రాజబోయిన దూడయ్య,ఎలుగోయ అశోక్,పోతు శంకర్,గోపతి కుమారస్వామి, కొమురయ్య, ఎల్లయ్య,భూషణబోయిన ఐలయ్య,తాడేం శంకర్,మామిండ్ల సాంబయ్య,మైదం ఎల్లయ్య, నరిగే శ్రీనివాస్,ఒరంగంటి కమలాకర్, రెడ్డబోయిన రాజు,మొగిలి,రాజబోయిన కుమారస్వామి,ఓదెలు, లక్ష్మయ్య, ఐలయ్య,నిమ్మనబోయిన రాజు,తప్పేట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పి హోం మంత్రి రాజీనామా పదవికి రాజీనామా చేయాలి

**• విద్యార్థి నాయకులు వెలిశాల శ్యామ్ మహర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్19:** భాధ్యతాయుతమైన హోం మంత్రి పదవిలో ఉన్న అమిత్ షా పార్లమెంట్ లో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును ప్రస్తావించడం ఫ్యాషన్ అయిపోయిందని, ఆయన పేరుకు బదులు దేవున్ని తలిస్తే స్వర్గానికైనా వెళతారని అనడం అత్యంత హేయమైన చర్య అని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వెలిశాల శ్యామ్ మహర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవభారత నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ తన కుటుంబం,వ్యక్తిగత జీవితాన్ని సైతం ధార పోసి ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందిస్తే ఆ రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు ,పదవిని పొంది ఇప్పుడు ఆయన పేరును ప్రస్తావించడాన్ని శంకించడం సిగ్గుచేటని, ఇటువంటి వెన్నుపోటుదారులకు ఇండియాలో ఉండే నైతిక అర్హతే లేదని, ఇలా అంబెద్కర్ ను ఒక వర్గానికే పరిమితం చేయడానికి చూస్తున్న కుహనా మేధావులు ఆ మహనీయుని గురించి పూర్తిగా చదవాలని పేర్కొంటూ తాను తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేసి ఈ దేశాన్ని వదిలి తాను భావిస్తున్నట్లు స్వర్గానికే వెళ్లాలని అన్నారు, లేనిచో పక్షంలో అమిద్ షా ఇంటి ముట్టడిస్తామని అన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ పెండెం లక్ష్మీ రామానంద్

**• ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితోనే పట్టణాభివృద్ధి సాధ్యం**



**తొలిఅక్షరం,డిసెంబర్ 19 (నర్సంపేట):** ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తోనే నర్సంపేట పట్టణాభివృద్ధి సాధ్యమ ని పలుఅభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ నర్సంపేట పట్టణం19వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ..నర్సంపేట ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దొంతి మాధవరెడ్డి సహకారంతో (టి యు ఎఫ్ ఐ డి సి)నిధుల ద్వారా ఒక కోటి అరవై లక్షల రూపాయల తో సీసీ రోడ్లు,సైడ్ కాలువల,పలు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని వార్డు ప్రజల సహకారంతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,కౌన్సిలర్లు బత్తిని రాజేందర్,ఎలకంటి విజయ్ కుమార్, ములకలవినోద-సాంబయ్య,ఓర్సు అంజలీ-అశోక్,మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కమలాకర్ రెడ్డి,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్,కీసరి నరేందర్, పుల్లూరి సాంబయ్య,కోడిజుట్టు చంద్రమౌళి,మహాదేవని జగదీష్, మహాదేవని రాజ్ వీర్,వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కీసరి రాజీవ్, నాడెం కన్నా,అందె అశోక్, అమీర్,కొలువుల శివ, అందె రంజిత్,గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన (బిజేపి) జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తొలిఅక్షరం,నర్సంపేట డిసెంబరు 19:** దుగ్గొండి మండలం మల్లిపల్లి గ్రామానికి చెందిన రాధారపు కృష్ణ కుమార్-రమ్య దంపతుల కుమార్తె నిహారిక నూతన వస్త్రఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమం లో దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి రాజు,ఎస్సీ మోర్చ ఇంచార్జ్ కుక్క ముడి రమేష్,రాధారపు కటయ్య,నేదురు నాగరాజ్,కొండపాక మధు,పొన్నం రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య..



**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 19:** తీవ్రమైన కడుపునొప్పి భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ బాబు కథనం ప్రకారం చెందిననర్సింహులాగూడెం గ్రామానికి చెందిన సిద్దబోయిన క్రిష్ణ, వయసు(45) సం. లు, అను అతను గత 5 సం. ల నుండి అనారోగ్యం తో, కడుపు నొప్పితో భాద పడుతూ, బుధవారంరాత్రి కుటుంబం తో కలిసి భోజనం చేసి పడుకున్న అనంతరం తీవ్రమైన కడుపు నొప్పి రావడం తో భరించలేక ఇంటి ముందు రేకుల షెడ్ కు ఉన్న ఇనుప పైప్ కు తాడుతో ఉరి వేసుకోని రాత్రి సుమారు 1.00 గంటలకు ఆత్మహత్య చేసుకొని మరణించిన్నాడని, మృతుని భార్య ఉపేంద్ర ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవ పంచనామ నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.

# ఏసు అందరికి దేవుడు..!!

**- అమ్మ ప్రేమ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బోల్లం ఎల్లయ్య..**



**తొలి అక్షరం/నెల్లికుదురు డిసెంబర్ 19:** సర్వ మానవాళికి ఏసు ప్రభువు అందరికీ దేవుడు అని అమ్మ ప్రేమ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బొల్లం ఎల్లయ్య అన్నారు. నెల్లికుదురు మండలం రామన్న గూడెం గ్రామంలో "అమ్మ ప్రేమ స్వచ్ఛంద సంస్థ"ఆద్వర్యంలో కాసం లక్ష్మారెడ్డి, ఆకుతోట రాజేందర్, పెరుమాండ్ల పుల్లయ్య, గాండ్ల సుధాకర్, దేవరాయ జయప్రకాష్, చైతన్ చైతన్య కుమార్ దాతల సహకారంతో మినీ క్రిస్మస్ వేడుకలు కెక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బొల్లం ఎల్లయ్య మాట్లాడుతూ ,ఏసుప్రభు బోధనలు ప్రతి మానవాళి మనుగాడకు దోహద పడతాయని, క్రీస్తు బోధనలు పాటించినట్లయితే మానవుని ప్రేమ అనురాగం ప్రతి వ్యక్తి జీవితంలో మార్పు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జె వి రత్నం మాట్లాడుతూ ఏసుప్రభు శిలువపై తన రక్తాన్ని ధారపోసి పాపుల కొరకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడని ప్రభు మార్గంలో నడిచినవారు ధన్యులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల పుల్లయ్య, సంఘ కాపరులు తదితరులు పాల్గొన్నారు.



# "బలగం"మొగిలయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన పెద్ది సుదర్శన్ రెడ్డి




**తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్ 19:** దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బలగం ఫెమ్ మొగిలయ్య గత కొద్ది రోజుల నుంచి కిడ్నీ మరియు గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నాడు కొన్నాళ్లుగా ఇంటి వద్ద వైద్య చికిత్స తీసుకుంటున్నాడు ఈ క్రమంలో మృతి చెందాడు,జబర్దస్త్ ఫేమ్ వేణు దర్శకత్వం లో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం బలగం తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు కుంది అయితే ఈ సినిమాలో క్లైమాక్స్ పాట అందరినీ ఏడిపించిన విషయం తెలిసిందే.బుడగజంగాల కళాకారులు పస్తం మొగిలయ్య దంపతులు పాడిన ఈ పాట తెలంగాణ ప్రజలను కన్నీళ్లు పెట్టించింది"బలగం"మొగిలయ్యకు ఆపన్నహస్తం అందించన మాజీ శాసన సభ్యులు మాజీ శాసన సభ్యులు పెద్ది తెలంగాణ సినిమా"బలగం"లో చివరి ఎమోషనల్ పాట పాడి అందరిని ఆకట్టుకున్న నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బుడగ జంగాల కళాకారులు"పస్తం మొగిలయ్య అనారోగ్యంతో బాధపడుతూ దయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆనాడు తక్షణమే స్పందించి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ సహాయ నిధి నుండి చికిత్స పూర్తయ్యేవరకు వైద్య ఖర్చులకు ఎన్ని లక్షలైన సరే ఎల్ ఓ సి చెక్కును అందజేస్తామని,ఎల్ ఓ సి ప్రొసీజర్ వెంటనే ప్రారంభించి ఒకటి/రెండు రోజుల్లో వైద్యం కొరకు మొగిలయ్యని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించి మెరుగైన వైద్యం అందించడం జరిగింది.బలగం సినిమాలో తమ అద్భుతమైన పాట ద్వారా ప్రేక్షకులను మెప్పించిన దుగ్గొండికి చెందిన మొగిలయ్య-కొమురమ్మ దంపతులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి మొగిలయ్య సమస్యను వివరించారు. అతనికి నిమ్స్ లో మెరుగైన వైద్యం ఇప్పించటమే కాకుండా పేద దళితకుటుంబానికి చెందిన మొగిలయ్యకు దళితబంధు మంజూరు చేయించడం జరిగింది.ఆది నుండి మొగిలయ్య కుటుంబానికి అండగా నిలిచారు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మొగిలయ్య కిడ్నీ సమస్య తో బాదపడుతుండటంతో మాజి ముఖ్య మంత్రి కేసీఆర్,మాజి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెల్లి అతనికి నిమ్స్ లో ప్రత్యేకంగా మెరుగైన వైద్యం అందేలా కృషి చేయటం మరియు దళిత బంధు అందజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పంచ్లు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం

**● బిజెపి కేంద్ర హెూంమంత్రి అమీషా వెంటనే రాజీనామా చేయాలి ● తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి ● నర్సంపేట బిఎస్పి పార్టీ అధ్యక్షుడు బుర్రి సాగర్**






**తొలి అక్షరం,డిసెంబర్19 (నర్సంపేట):** నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బుర్రి సాగర్ బీఎస్పీ నర్సంపేట నియోజకవర్గఅధ్యక్షులు మాట్లాడుతూ...బిజెపి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం అని అంబేద్కర్ ద్వారా రచించబడిన రాజ్యాంగం ద్వారా అధికారంలోకి వచ్చి కళ్ళు నెత్తికెక్కి అంబేద్కర్ను హేళన చేస్తూ మాట్లా డుతున్నాడు అని అన్నారు అదే విధంగా...ఒక గౌరవప్రదమైన హెూదా లో ఉండి అనుచిత వ్యాఖ్యలు చేయడంతో నర్సంపేట బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు బుర్రి సాగర్ తీవ్రంగా స్పందిస్తూ..అమిత్ షా ఖబర్దార్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి అని,బిజెపికి చెందిన నాయకులు దేవుని చూపించి ఆ మత్తులో ప్రజలని ముంచి మీరు మాత్రం దేశ సంపదపైన కన్నేసి మి పిల్లలు వారి పిల్లల పిల్లలు తిన్న తరగని ఆస్తిని సంపాదించుకుంటు వున్నార్ అని హేద్దేవా చేయడం జరిగింది.అంతేకాకుండా ఈదేశంలో పేదరిక నిర్మూలన ఏమాత్రం కృషి చేయకుండా బానిసలుగానే ఉండాలి మేము మాత్రమే సంపన్నులుగా ఉండాలని బిజెపి నాయకుల ఈ అమిత్ షా ఆలోచన విధానం మళ్లీ మనువాదాన్ని తీసుకు వచ్చే కుట్రలో భాగమేనని అమిత్ షా వ్యాఖ్యలు సమానా త్వాని కి వ్యతిరేకించేవారు స్త్రీలు వంటిళ్లకే పరిమితం కావాలి బాల్యవివాహాలు సతీ సహగమనం కొంత మందికే విద్య అంటే అగ్ర వర్ణ కులాలకే విద్య,మూఢనమ్మకం లాంటి అపోహలకు అన్ని హక్కులు అలాంటి మనువాదాన్ని తీసుకొచ్చే ప్రయత్నంలో భాగమే ఈ అమిత్ షా అని వ్యాఖ్యానించారు. అయితే బహుజన సమాజ్ పార్టీగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాంఅని బే షరత్ గా క్షమాపణ చెప్పాలి. అదేవిధంగా మన పదవికి రాజీనామా చేయాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అని తెలియజేయడంతో పాటు అమిత్ షా పైన కేసుని ఫైల్ చేయడం కూడా జరిగింది అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈకార్యక్రమం లో భాగంగా నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల రామచంద్రు గొర్రె రామస్వామి జినుకల యాకయ్య ముదిరాజ్ గొర్రె యాకయ్య తనుగుల గణేష్ మరపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పు జిల్లాస్థాయిలో ఖో-ఖో పోటీల్లో నెక్కొండ మండలం ఘన విజయం



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో గత కొద్ది రోజులుగా సీఎం జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు నిర్వహించడంలో భాగంగా వరంగల్ ఓసీటీ లో జరిగిన ఖోఖో ఫైనల్ మ్యాచ్లో లో సీఎం కప్పు జిల్లా స్థాయి వివిధ మండలాలు మరియు వివిధ పాఠశాలల్లో పాల్గొనగా , ఖోఖో ఫైనల్ మ్యాచ్ పోటీ లో నర్సంపేట వర్సెస్ నెక్కొండ మండలాల మధ్య జరిగిన పోటీలలో నెక్కొండ మండల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం జరిగింది. అత కొద్ది రోజులుగా వివిధ పాఠశాల లో మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఖోఖో పోటీలలో నెక్కొండ మండలం గణ విజయం సాధించడం గమనార్హం. అందులో నెక్కొండ మండల వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు చాకచక్యంతో పీఈటీల సలహా సహకారంతో పోటీలో విజయం సాధించడం జరిగింది. అందుకు నెక్కొండ మండల ఎం పీ డీ వో ప్రవీణ్ కుమార్ ,నెక్కొండ మండల పీ డీ, పి ఈ టి ల కు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా సీ ఎం కప్పులో నెక్కొండ మండలం ఘనవిజయం సాధించినందుకు గాను నెక్కొండ మండల టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రంజిత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి డి సుజాత,కమల కుమారి, సతీష్ పీ,ఈ,టి గొర్రె కుంట రఘు లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ఖబర్దార్

**● అంబేద్కర్ జోలికొస్తే 10,000 మందితో ఉద్యమిస్తా ● షాద్ నగర్ SC బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్19:** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని షాద్ నగర్ SC బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్ డిమాండ్ చేస్తూ ఇలాంటి వ్యాఖ్యలు ఇంకా కొనసాగితే పదివేల మందితో తీవ్రంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది. దీనికి బదులుగా దేవుడిని ఎన్నోసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చు ని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకర మన్నా రు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు అమిత్ షాకి లేదని, అంబేద్కర్‌ను అవమా నించిన అమీషాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే పార్లమెంట్‌లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు. ఆ మహాను భావులు పేట్టిన బిక్షాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. అంబేద్కర్‌ను కించప రిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కలిసిన తొలి అక్షరం చైర్మన్ పస్తం సైదులు



**తొలి అక్షరం/పెద్దవంగర, డిసెంబర్ 19:** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం లో నియోజకవర్గం ఇంచార్జ్ హన్మాండ్లు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మార్యదపూర్వకంగా కలిసి వారికీ శాల్వతో సన్మానం చేసిన తొలి అక్షరం చైర్మన్, ఎడిటర్ పస్తం సైదులు పెద్దవంగర మండల రిపోర్టర్ గుల్లపెల్లి సదానందం పాల్గొని మాట్లాడుతూ గత కొంత కాలంలో కాలికి గాయమైన ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆరోగ్యం మెరుగు పడగానే పేద ప్రజల కోసం నేనున్నానని తిరిగి పాలకుర్తి నియోజకవర్గంలో పల్లె పల్లె నా ప్రతి తండాన తిరుగుతూ బడుగు బలహీన వర్గాలను మంచి చెడులు తెలుసుకుంటూ ప్రతి కుటుంబానికి ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది అని చెప్పుతూ ధైర్యం ఇస్తున్నారని అన్నారు పాలకుర్తి నియోజకవర్గం లో జర్నలిస్టులను ఆదుకోవాలని వారితో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో తొలి అక్షరం చైర్మన్ పస్తం సైదులు పెద్దవంగర మండల రిపోర్టర్ గుల్లపల్లి సదానందం పాల్గొన్నారు.

## అమిత్ షాపై కేసు నమోదు చేయాలి: బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్..




**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్) డిసెంబర్ 19:**భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండు చేశారు. బిఎస్పి రాష్ట్ర యూనిట్ ఆదేశాల మేరకు గురువారం మహబూబాబాద్ అసెంబ్లీ కేంద్రం లో బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జీ గుగులోత్ నరేష్ నాయక్ ఆద్వర్యంలో కోర్టు ముందున్న డా అంబెద్కర్ ముందు నల్ల రిబ్బన్లు ధరించి ప్లకార్డులు చేత బట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.తొలుత భారత రత్న డాక్టర్ అంబెద్కర్ వారి చేతిలో వున్న రాజ్యంగ పుస్తకానికి ముందు పూల మాలలతో నివాళి అర్పించారు.ఈ సందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతు డాక్టర్ అంబెద్కర్ కృషి వల్ల నిర్మితం అయిన రాజ్యాంగం వల్ల అమిత్ షా పార్లమెంట్ కు ఎన్నికైన అమిత్ షా అదే పార్లమెంట్ సాక్షిగా ఈ నెల 17న అంబెద్కర్ అనే పేరు ఒక ఫ్యాషన్ అయ్యిందని అని ఏక వచనం తో మాట్లాడటం తన రాజ్యాంగ డాక్టర్ అంబెద్కర్ వ్యతిరేక ధోరణి బయట పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది ప్రజల బ్రతుకులు మార్చిన డాక్టర్ అంబెద్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా పై SC, ST అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ టౌన్ పోలీస్ స్టేషన్ లో సి ఐ పెండ్యాల దేవేందర్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లా ఇంన్చార్జి దార ప్రసాద్ రావు మాట్లాడుతూ బి జేపీ అధ్యక్షులు,ప్రధాని మోడీ ఈ విషయంలో వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అమిత్ షా కేంద్ర మంత్రి పదవి భర్తరఫ్ చేయాలనీ, అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేని యెడల బిఎస్పీ ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తప్పెట్ల చాణక్య,నాయకులు గులగట్టు హేమంత్, బి వీరాస్వామి,ప్రవీణ్ పాల్గొన్నగా ఈ కార్యక్రమానికి లిఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, రాం దాస్ నాయక్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరాస్వామిలు ఈ కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు.



## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

**● మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోధ భాస్కర్..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 19:** అక్రమ నిర్బంధ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరనీమాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోధ బాస్కర్ ధ్వజమెత్తారు. గురువారం మాల మాల ఆధ్వర్యంలో వ్యతిరేకంగా చలో అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన మాల మహానాడు నాయకులను ముందస్తుగా స్థానిక పోలీసులు అదుపులోనికి తీసుకొని అరెస్టు చేశారు. ఈ అరెస్టును ఖండిస్తూ జాతీయ మాల మహానాడు కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎస్సీ వర్గీకరణను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పోలీసులు అదుపులోని తీసుకున్నవారిలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్, మాల జర్నలిస్టుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం ,జిల్లా నాయకులు మాదరి ప్రశాంత్, మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నరసయ్యను పరామర్శించిన అనుమాండ్ల తిరుపతిరెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ), డిసెంబర్19:** తొర్రూరు పట్టణ పట్టణ కేంద్రంలో దళిత రత్న గుండాల నరసయ్య తమ్ముని భార్య గుండాల భారతి మరణించగా వారి ఇంటికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్,మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, సీనియర్ నాయకులు బిజ్జల వరప్రసాద్,భూతం భరత్,నకిరేకంటి కొమురయ్య తదితరులు నివాళులర్పించడం జరిగింది.

